


## టీఎన్జీఓస్

# నల్లబ్యాడ్జీలతో నిరసన

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

టీఎన్జీఓ కార్యాలయంపై మూకుమ్మడి దాడి, ప్లెక్సీల చించివేత మరియు యూనియన్ అధ్యక్షులు అఫ్జల్ హసన్,తాలూకా,యూనిట్ అధ్యక్ష,కార్యదర్శులపై దాడికి యత్నించడాన్ని టీఎన్జీఓ తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం ఆయా శాఖలోని టిఎన్జీఓ సంఘం ఉద్యోగులు విధుల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఐడిఓసి, లో పెద్ద ఎత్తున ఉద్యోగులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు అలాగే జిల్లాలోని అన్ని తాలూకా యూనిట్ ల అధ్యక్ష కార్యదర్శులు మరియు పలు ఫోరమ్లు ఇరిగేషన్, ఐసీడీఎస్, డీఈ.ఓ, ఎంప్లాయిమెంట్, మున్సిపల్ కార్పొరేషన్, హాస్టల్ వెల్ఫేర్. అగ్రికల్చర్, వెటర్నరీ, ఏఈవోస్, కో ఆపరేటివ్, కమర్షియల్ టాక్స్ లైబ్రరీ, ల్యాండ్ సర్వే,విద్యాశాఖ, రెవెన్యూ, ఆరోగ్య శాఖ, డిఎంఅండ్ హెచ్ ఓ శాఖ, అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖలతో పాటుగా గెజిటెడ్, రెవెన్యూ, పంచాయతీరాజ్, పీఆర్టీయూ, డ్రైవర్స్,



నాలుగో తరగతి ఉద్యోగుల సంఘాలతోపాటు అన్ని శాఖల్లోని ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి డ్యూటీలకు హాజరయ్యి నిరసన తెలిపారు. అంతేకాకుండా యూనియన్ బలోపేతానికి కృషి చేస్తూ,ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్,కార్యదర్శి ఆర్.వి.ఎస్. సాగర్ లకు తమ సంపూర్ణ మద్దతు ఉంటోందని స్పష్టం చేశారు.

అలాగే కేంద్ర సంఘం పిలుపు మేరకు ఈ రోజు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అఫ్జల్ హాసన్, సాగర్, పలు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్రాక్ ఉపాధ్యక్షులు, నందగిరి శ్రీను, కార్యదర్శి జీ ఎస్ ప్రసాద్, సవర్జన్ పాల్, వై శ్రీనివాస్రావు, పాషా, సుధాకర్ రెండు రోజుల కిందట జరిగిన దాడికి సంబంధించిన వివరాలు తెలిపారు.



